# సూర్య

నిజామాబాద్ | కామారెడ్డి

గురువారం ,24 , నవంబర్ 2022


## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**పిట్లం,నవంబర్23,(సూర్య మేజర్ న్యూస్)**

మండలంలోని రాంపూర్,తిమ్మనగర్ సొసైటీ పరిధిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ డిసివో వసంత తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన కనీస ప్రమాణాలను పాటిస్తూ కొనుగోలు జరపాలని సూచించారు.వీరి వెంట డిసిసిబి డైరెక్టర్ సాయి రెడ్డి,సొసైటి అధ్యక్షుడు ఒంటరి శపథం రెడ్డి,స్థానిక తహసీల్దార్ రాంమోహన్ రావ్,సొసైటీ సిఈవోలు,రైతులు ఉన్నారు.



## మంత్రి ఎర్రబెల్లిని కలిసిన ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

### .. గ్రామాల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని వినతి

### .. సానుకూలంగా స్పందించిన మంత్రి

**ఆర్మూర్ ప్రతినిధి 22(మేజర్ న్యూస్)**

ఆర్మూర్ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో అవసరమైన అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ నీతి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్



రావుకు ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి విన్నవించారు. ఈ సందర్భంగా పియుసి చైర్మన్ ఆర్మూర్ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ నిజాంబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పలువురు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి హైదరాబాద్లోని మంత్రి నివాసంలో భేటీ అయ్యారు. నియోజకవర్గంలో ఏ గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నాయో వాటి పరిష్కారానికి ఎన్ని నిధులు అవసరమవుతాయో పేర్కొంటూ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.దీంతో సానుకూలంగా స్పందించిన మంత్రి అభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ విషయమై జీవన్ రెడ్డి మంత్రి దయాకర్ రావుకు ధన్యవాదాలు తెలిపారు.

**-రోడ్ల పరిస్థితిపై మంత్రి ప్రశాంత్ రెడ్డి తో సమీక్ష..**

ఆర్మూర్ నియోజకవర్గ పరిధిలో రోడ్ల పరిస్థితి పై రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డితో సమీక్షించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల గ్రామాల్లో పలు రోడ్లు దెబ్బతిన్నాయని, దీంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జీవన్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వీలైనంత త్వరగా అన్ని గ్రామాలలో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేపట్టి ప్రజల ఇబ్బందులు తొలగించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో మంత్రి ప్రశాంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి అవసరమైన నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడంతో జీవన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సారథ్యంలో మంత్రులను కలిసిన వారిలో పలువురు సర్పంచులు ఎంపిటిసి సభ్యులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెపిల్లగొంగడిబహుకరించినజడ్పిటిసీ

**నాగిరెడ్డిపేట, సూర్య న్యూస్:**నాగిరెడ్డిపేట మండలం తాండూర్ త్రిలింగేశ్వర ఆలయం వద్ద బుధవారం జరిగిన తెరాస పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ కల్వకుంట కవితకు స్థానిక జడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, ఎంల్ఏ సురేందర్ తో కలిసి.. గొంగడి ,గొర్రె పిల్లలు బహూకరించారు మండలంలోని పోచారం ప్రాజెక్టు తో పాటు 1100 సంవత్సరాల అతి పురాతనమైన త్రిలింగేశ్వరాలయం అభివృద్ధికి కృషి చేయాలని ఆమెను కోరారు.



## సనాతన త్రిలింగేశ్వరాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ కవిత

### -సుమారు మూడు వేల బైక్ లతో,ర్యాలీగా ఎమ్మెల్సీ కవితకు స్వాగతం

### -ఆలయ అభివృద్ధి కృషి చేస్తానన్న ఎమ్మెల్సీ కవిత

ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట,నవంబర్23,సూర్య మేజర్ న్యూస్:

ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట మండలం తాండూరు గ్రామంలో వెయ్యి సంవత్సరాల క్రితం కొలువుదీరిన త్రిలింగ రామేశ్వరాలయాన్ని ఉమ్మడి నిజాంబాద్ జిల్లా ఎమ్మెల్సీ కవిత సందర్శించారు.ఆలయ సందర్శనలో భాగంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు,కాంగ్రెస్, పార్టీ అధికారంలో,ఉన్నది.అప్పుడు ప్రతి పక్షంలో ఉన్న తెలుగదేశం పార్టీ నాయకులు నూతనంగా పురుడుపోసుకున్న,తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ను



ఇతర పార్టీల నాయకులు వెక్కిరించారు.కాను మన నాయకుడు కెసిఆర్,ఒక్క అడుగు వెనక్కి వేయకుండా ముందుకు సాగాడు.13 సంవత్సరంల సుధీర్ఘ కాలంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ అని .....(మిగితా 6లో )

## పాఠశాల పనులను పరిశీలించిన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల

**మాక్లూర్,సూర్య,నవంబర్ 23**

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా బుధవారం తన స్వగ్రామమైన మాక్లూర్ మండల కేంద్రాన్ని సందర్శించారు. గ్రామంలో తన తండ్రి బిగాల కృష్ణమూర్తి జ్ఞాపకార్థం సొంత నిధులతో చేపట్టిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. అంతకుముందు రామాలయాన్ని సందర్శించారు. ఆలయంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి గ్రామ పెద్దలతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేశ్ మాట్లాడుతూ, ఇంతవరకు జిల్లాలో ఏ ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో లేని సౌకర్యాలు కూడా మాక్లూర్ పాఠశాలలో ఉంటాయని చెప్పారు. పాఠశాలను సకల సౌకర్యాలతో అందుబాటులోకి తెచ్చే అవకాశం తమకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. పుట్టి పెరిగిన ఊరికి సేవ చేయాలని తమ తండ్రి ఎప్పుడూ చెప్తుండేవారని గుర్తు చేశారు. తమ పిల్లల చదువు, ఆస్తుల గురించి కాకుండా సొంతూరి అభివృద్ధి గురించే అనుక్షణం పరితపించేవారని చెప్పారు. గ్రామంలో వీలైనన్ని ఎక్కువ వసతులను కల్పించడం ద్వారా తమ తండ్రి కలను



సాకారం చేస్తామన్నారు. గ్రామస్తుల సహకారంతో రెండు గుళ్లు, ఒక బడి, శ్మశాన వాటిక నిర్మాణంలో తమ కుటుంబానికి దాతగా భాగస్వామ్యం లభించడం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే వెంట స్థానిక సర్పంచ్ అశోక్ రావు, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు,సుదర్శన్,మాజీ సర్పంచ్ మల్లయ్య,లక్ష్మినారాయణ,టీఆర్ఎస్ నాయకులు,గ్రామ పెద్దలు,నార్త్ రూరల్ సీఐ నరహరి, మూడవ టౌన్ ఎస్ఐ,తదితరులు ఉన్నారు.

## జనవరి 6 న బెంగుళూరులో ఎంఆర్పిఎస్ జాతీయ మహాసభ

### - కామారెడ్డి జిల్లా ఎం.ఆర్.పి.ఎస్ కమిటీ రద్దు

### - ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ

**కామారెడ్డి టౌన్, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్ :**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అతిథి గృహంలో బాగయ్య మాదిగ అధ్యక్షతన బుధవారం ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా ఎం.ఆర్.పి.ఎస్ కమిటీని రద్దు చేస్తున్నట్లు ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ ప్రకటించారు. పూర్తి స్థాయిలో యువకులతో గ్రామ మండల కమిటీలను నిర్మాణం చేసి జిల్లా కమిటీని ప్రకటిస్తామన్నారు. జనవరి 6 న బెంగుళూరులో ఎం.ఆర్.పి.ఎస్ జాతీయ మహాసభ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం మరో పోరాటానికి సిద్ధం కావడానికి ఎం.ఆర్.పి.ఎస్ సంస్థాగత నిర్మాణం చేపట్టి మాదిగ యువకులకు ఉద్యమంలో కీలక భాగస్వాములు చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే నూతన గ్రామ, మండల కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అవి పూర్తి అయిన తరువాత కామారెడ్డి జిల్లాకు



పూర్తి స్థాయి ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా కమిటీని ఎంపిక చేస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మాదిగలు రాజీలేని పోరాటం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. కేంద్రంలో బీజేపీ మెడలు వంచడమే లక్ష్యంగా పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమవుతామని అన్నారు. అందులో భాగంగా జనవరి 6 న బెంగుళూరులో ఎం.ఆర్.పి.ఎస్ జాతీయ మహాసభను నిర్వహిస్తున్నామని మాదిగ యువకులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యం.ఎస్.పి నాయకులు పురుషోత్తం, బాగయ్య, రాజయ్యమురళి గౌడ్, శ్రీనివాస్ యాదవ్, మాదిగ సమాఖ్య నాయకురాలు లక్ష్మీ మాదిగ, జుకంట్టి రజలక్ష్మి, రంగాల్ల శివాని, కర్రల్లో మంజుల తదితరులు పాల్గొన్నారు.

## సనాతన త్రిలింగేశ్వరాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ కవిత

### -సుమారు మూడు వేల బైక్ లతో,ర్యాలీగా ఎమ్మెల్సీ కవితకు స్వాగతం

### -ఆలయ అభివృద్ధి కృషి చేస్తానన్న ఎమ్మెల్సీ కవిత

(5 పేజీ తరువాయి )

ఎమ్మెల్సి కవిత కొనియాడారు. మొక్కలు పుట్టి పుబ్బులో పోతది అని అన్న నాయకులకు చెంప చెల్లుమనిపించిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బడుగు బలహీన వర్గాలకు దళితులకు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు బాసట నిలిచిన ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ అని, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ వాటర్ ట్యాంకర్ కంపోస్ట్ షెడ్లు, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను ఎన్నో ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు ప్రవేశపెట్టాడని దానిని చూసి భాజపా నాయకులు ఓర్చుకోలేక ఈరోజు ఐటీఈడి సిబిఐ అంటూ తెలంగాణ రాష్ట్ర మంత్రులపై ఒక్కొక్కరిపై దాడులకు పాల్పడుతున్నారని ఎలాంటి దాడులకైనా వెనకడుగు వేయని నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని అభివృద్ధి చెందడం ద్వారా కాంగ్రెస్ భాజపా పార్టీల నాయకులకు ప్రజల్లోకి వెళ్లడానికి ఎటువంటి మాటలు లేకుండా చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ను ఎట్టి విధంగా తప్పించడం కొరకు భారతీయ జనతా పార్టీ ఎన్నో కుట్రలు పన్నిన భయపడేది లేదని ఎమ్మెల్సీ కవిత తాండూర్ ఆత్మీయ సమ్మేళన సభలో భాజపా నాయకుల పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భాజపా నాయకులు తెరాస నాయకుల పై ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేయడం తగదని కెసిఆర్ పట్ల తెరాస ప్రభుత్వం పట్ల రాష్ట్ర మంత్రుల పట్ల భారతీయ జనతా పార్టీ నాయకులు ఎన్ని కేసులు ఎన్నిఈడీలు ఎన్ని ఎంక్వయిరీలు పెట్టుకున్న భయపెట్టేది లేదని సభలో ఆమె మండిపడ్డారు. భాజపా నాయకులు రామ్ రామ్ జపాన్ లీడర్ అప్పన్ అని రామనామం పేరిట రాజకీయం చేస్తున్న భారతీయ జనతా పార్టీ నాయకులు ఖబర్దార్ అని ఆత్మీయ సమ్మేళన సభలో ఎమ్మెల్సీ కవిత భాజపా నాయకులపై తీవ్రంగా మండిపడ్డారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట మండలం తాండూరు గ్రామంలో ఉన్న శ్రీ త్రిలింగేశ్వర ఆలయం అభివృద్ధి కొరకు తప్పనిసరి తనవంతు కృషి చేస్తానని పక్కన ఉన్న మంజీర నది అటు పక్కన ఏడుపాయల ఇటు పక్కన పోచారం ప్రాజెక్టు మధ్యలో త్రిలింగేశ్వర ఆలయం ఉన్నప్పటికీ టూరిజం సర్కులర్ గా త్వరలోనే తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. నాగిరెడ్డిపేట మండలం లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంబులెన్స్ సౌకర్యం లేనందున త్వరితగతిన త్వరలోనే అంబులెన్స్ ఏర్పాట అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు.

అనంతరం ఎమ్మెల్యే సురేందర్ మాట్లాడుతూ నాగిరెడ్డిపేట మండలం తాండూర్ గ్రామంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఉమ్మడి నిజాంబాద్ జిల్లా ఎమ్మెల్సీ కవిత రావడం పట్ల తాండూర్ గ్రామంలో ఉన్నత లింగేశ్వర ఆలయం అభివృద్ధికి కృషి చేస్తాను అని చెప్పడంతో ఎమ్మెల్యే తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. త్రిలింగేశ్వర ఆలయం అభివృద్ధికి ఎమ్మెల్యే సురేందర్, ఆలయానికి రహదారి అవస్థలు ఉన్నప్పటికీ గ్రామంలో వచ్చిన సిసి రోడ్లను కొన్నిటిని ఆపి కోటి పది లక్షల రూపాయలతో గ్రామం నుంచి ఆలయం వరకు సుమారు 900 మీటర్ల దూరం సిసి రోడ్డు పనులు పూర్తి చేశామని ఆలయ అభివృద్ధికి ఇంకా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఎంపీ బీబీ పాటిల్, మాట్లాడుతూ సనాతన త్రిలింగ రామేశ్వరాలయం అభివృద్ధి కొరకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని,ఎంపీ,బీబీ పాటిల్ ఆత్మీయ సమ్మేళనంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు గ్రామ సర్పంచ్ మునిగేపల్లి గంగమని సంగయ్య, మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు, జెడ్పిటిసి ఉమ్మన్న మనోహర్ రెడ్డి, మాజీ ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కాశీ నారాయణ, అక్కంపల్లి గ్రామ సర్పంచ్ బండ లక్ష్మి బాబు, వెంకంపల్లి గ్రామ సర్పంచ్ సుభాకర్ రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దత్తు, డిసిసిబి డైరెక్టర్ కపిల్ రెడ్డి, నాగిరెడ్డిపేట మండల తెరాస నాయకులు ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ఆయా మండలాల ఎంపీపీలు జడ్పిటిసిలు సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అస్ట్రోటాక్ ప్రోగ్రామ్ పోస్టర్ ను విడుదల చేసిన డీఈఓ రాజు

**కామారెడ్డి టౌన్, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్ :** కామారెడ్డి జిల్లా స్థానిక విద్యానికేతన్ హైస్కూల్ లో రామన్ స్కాటర్ సైన్స్ క్లబ్ కో ఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, ఆర్యబట్ట సైన్స్ క్లబ్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో గురువారం జరగబోయే ఎస్ అస్ట్రోటాక్ మరియు ఖగోళ దర్శనం స్టార్ గేజింగ్ ప్రోగ్రామ్ కు సంబంధించిన పోస్టర్ ను కామారెడ్డి జిల్లా విద్యా శాఖాధికారి ఎస్ రాజు, డిఎస్ఓ సిద్ధిరామిరెడ్డిలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈ ప్రోగ్రాం నిర్వహించడానికి పూనే నుండి తుషార్ పురోహిత్, ముఖేష్ స్వాతంకర్ లు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యానికేతన్ పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కవి బహిల్ మీ , ఎఫ్ పి ఎస్ టి ప్రెసిడెంట్ ప్రతాప్ రెడ్డి, మైలేజికల్ సైన్స్ అధ్యక్షులు బాపిరెడ్డి పృథ్వీరాజ్, మాణిక్య శర్మ, వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక నిధులతో బిటి రోడ్ ప్రారంభం

**కామారెడ్డి టౌన్, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్ :** కామారెడ్డి మున్సిపాలిటీ 47వ వార్డులోని ఫారెస్ట్ ఆఫీస్ రోడ్డు & అంజాగౌడ్ గల్లి లో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సహకారంతో బుధవారం ప్రత్యేక నిధుల నుంచి దాదాపు 6 లక్షల రూపాయలతో రోడ్ (డాంబర్ రోడ్) మంజూరు చేసి వేయించారని కౌన్సిలర్ గెరిగంటి స్వప్న లక్ష్మి నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ రోడ్డు నిధుల మంజూరుకు సహకరించిన రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ & టీఆరెస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యంకె ముజిబొద్దీన్, టీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిట్టు వేణుగోపాల్ రావు, మున్సిపల్ చైర్మన్ నిట్టు జాహ్నవి సాయి సుదీర్, వైస్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 47వ వార్డు కౌన్సిలర్ గెరిగంటి స్వప్న లక్ష్మీనారాయణ, అశోక్, అంజాగౌడ్, జగదీష్, రమేష్, రాంచందర్, దశరథ్, రాజేశం, అరవింద్, షకీల్, ప్రదీప్ జైన్, ప్రవీణ్ గౌడ్, సవీందర్ గౌడ్, హైమాద్, ప్రసాద్ గౌడ్, పాండు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఓపెన్ పది ఇంటర్ ప్రవేశం ఈనెల 30 వరకు

**పెద్ద కోడప్గల్ నవంబర్ 23( సూర్య మేజర్ న్యూస్):** ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన ఓపెన్ పది ఇంటర్ ప్రవేశానికి స్పెషల్ డ్రైవ్ పేరిట ఈనెల 30 వరకు మరొక అవకాశాన్ని ప్రభుత్వం ఇచ్చిందని జడ్పీహెచ్ఎస్ పెద్ద కొడప్ గల్ ఓపెన్ స్టడీ సెంటర్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ గంగా కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటివరకు మూడుసార్లు ప్రవేశ తేదీలను పొడిగించగా ఇది చివరిసారి అవకాశం అని దీనిని చదువు మానేసిన విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు రెగ్యులర్ పది కి ఈనెల 15తో మరియు ఇంటర్ కు 27 తో ఫీజు చివరి తేదీలు కాగా ఓపెన్ పది ఇంటర్ ఈ నెల 30 వరకు అపారాధ రుసువుతో ప్రవేశాలు పొంది కేవలం నాలుగు నెలల్లో పది ఇంటర్ పరీక్షలు రాసి పై చదువులకు వారు అర్హత సాధించగలరని, ఉద్యోగులు అయితే ప్రమోషన్లు పొందటానికి మార్గం సుగమం అవుతుందని కావున ఇట్టి గొప్ప అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆహార భద్రత కార్డుల కోసం అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

### -తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ తిరుమల్ రెడ్డి

**కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 23, సూర్యా మేజర్ న్యూస్:** ఆహార భద్రత కార్డుల కోసం అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ తిరుమల్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన కామారెడ్డి కలెక్టరేట్ కి వచ్చిన సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆహార భద్రత కార్డుల కోసం అర్హత గలవారు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్లో బుధవారం ఆయన ఆహార భద్రతపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో, వసతి గృహాలలో భోజనం వికటించకుండా అధికారులు పర్యవేక్షణ చేసి హాస్టల్ వార్డెన్ లకు, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే, డిఆర్ డిఓ సాయన్న, జిల్లా విద్యాశాఖ, వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కొనుగోలుకేంద్రాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**నిజాంసాగర్, నవంబర్ 23(సూర్య మేజర్న్యూస్):** నిజాంసాగర్ ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం అచ్చంపేట్ పరిధిలోని అచ్చంపేట్, మాగి గ్రామాల్లో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలుకేంద్రాలను జాయింట్ కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలుకేంద్రంలో ధాన్యం విక్రయించుకుంటే వారి బ్యాంకు ఖాతాల్లో వారం రోజుల్లోనే ధాన్యం డబ్బులు జమచేస్తుందని, కేంద్రంలో రైతులకు గన్నీబ్యాగులు, లారీల కొరత లేకుండా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. దళారులను నమ్మి ధాన్యం విక్రయిస్తే డబ్బుల విషయంలో మోసపోవడంతో పాటు తూకం విషయంలో రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ కె.నరసింహారెడ్డి, తహసీల్దార్, వ్యవసాయాధికారి, సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రాయితిపై వరి విత్తనాలు

**నాగిరెడ్డిపేట, సూర్య న్యూస్:** మండలంలోని మాల్ తుమ్మెద విత్తన క్షేత్రంలో రాయితీపై వరి వంగడాలను అందిస్తున్నట్లు క్షేత్రం ఏ డి ఏ వీరస్వామి తెలిపారు. క్షేత్రంలో కేఎన్ఎం 118, జేజియల్ 24423, వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. 25 కిలోల బస్తా ధర ఎనిమిది వందల పది రూపాయలు ఆసక్తిగల రైతులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వ్యవసాయ విత్తన క్షేత్రం మాల్ తుమ్మెద నందు సంప్రదించగలరని ఏడిఏ తెలిపారు.

## తిమ్మాపూర్లో గ్రామసభ

**బీర్కూర్, నవంబర్ 23(సూర్య మేజర్న్యూస్):** బీర్కూర్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో బుధవారం నాడు రెవెన్యూ, అటవీశాఖ అధికారుల సమన్వయంతో గ్రామసభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు రైతులు పోడు భూములపై దరఖాస్తులు చేసుకోవడంతో గ్రామసభను ఏర్పాటు చేసి రైతుల నుండి ఆయా రకాల వివరాలను అధికారులు సేకరించారు. నిజమైన రైతులకు పట్టా పాస్పుస్తకాలు అందజేయడం జరుగుతుందని, తాము సేకరించిన వివరాలను జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ ఇన్సిపెక్టర్, ఏఈఓ, గ్రామసర్పంచు, పంచాయతీ కార్యదర్శి, ఎఫ్ఆర్సీ చైర్మెన్, కార్యదర్శి, గ్రామపెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు నుండి డ్రా చేసిన డబ్బు అపహరణ

**బీర్కూర్, నవంబర్ 23(సూర్య మేజర్న్యూస్):** నసురుల్లాబాద్ మండలంలోని అంకోల్తాండాకు చెందిన కిషన్ వ్యవసాయంతో పాటు దుర్కి సొసైటీలో సేల్స్మెన్గా పనిచేస్తున్నారు. దీంతో ధాన్యం విక్రయించగా వచ్చిన 4 లక్షల రూపాయలను బాన్సువాడలోని ఓ బ్యాంకులో సోదరుడు లక్ష్మణ్ డ్రా చేసి కిషన్కు అందించాడు. ఆ డబ్బును తన స్కూటీ డిక్కీలో పెట్టుకుని తన వ్యక్తిగత పనులు పూర్తి చేసుకున్న అనంతరం సొసైటీకి చేరుకుని డిక్కీ తెరిచి చూడగా అందులో డబ్బు లేదు. దీంతో అతను పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీసీ ఫుటేజి దృశ్యాలు పరిశీలించగా నలుగురు అనుమానితుల్లో ఓ వ్యక్తిని గుర్తించి ఆచూకి నిమిత్తం ఇతర మండలాల పోలీసులకు సమాచారం అందించారు. మంగళవారం రాత్రి బీర్కూర్ పోలీసులు గ్రామశివారులో వాహన తనిఖీ చేపడుతున్న సమయంలో పోలీసులను చూస ద్విచక్ర వాహనంపై ఇద్దరు, ఆటోలో మరో ముగ్గఉరు పారిపోతుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం బాన్సఉవాడకు తరలించారు. మరో ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. వీరు పొరుగున ఉన్న మహారాష్ట్రకు చెందిన వారుగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

## ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ ను కలిసిన జన్నేపల్లి యువకులు

**నవీపేట్,నవంబర్ 23,సూర్య,:** నవీపేట్ మండలంలోని జన్నేపల్లి గ్రామా యువకులు బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ ను కలవడం జరిగింది. జన్నేపల్లి గ్రామంలో నిరుపేదలైన కుటుంబలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలనీ అలాగే ఓపెన్ జీమ్ ను గ్రామంలో ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యేను యువకులు కోరడం జరిగింది. వీటికి బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండ మంజూరు చేస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది. యువకులు ఎమ్మెల్యేను పూలదండతో సత్కరించి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెరాస గ్రామా యువ అధ్యక్షుడు బట్టు హరీష్,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మభ్యపెడుతూ కాలాపన చేయవద్దు

**రెంజల్ నవంబర్ 23 సూర్య మేజర్ న్యూస్ :**
దేశం- రాష్ట్రాలలోని ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేస్తూ ప్రభుత్వాలు ప్రజలను ఇబ్బందులు చేస్తున్న ప్రభుత్వాలు వెంటనే గద్దె దిగాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఏశాల గంగాధర్ అన్నారు. బుధవారం దూపల్లి గ్రామంలో రెంజల్ మండలం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ ఈ లింగం అధ్యక్షతన నిర్వహించరు. సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు కొనసాగిస్తూ, ప్రజల్ని మోసం చేస్తూ ఎన్నికలలో గెలిచి, అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్టుబడుదారుల కొమ్ము కాస్తూ, 10 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడుదారులకు మాఫీ చేస్తూ, రైతులకు, వ్యవసాయ కూలీలకు, కార్మికులకు మోసం చేస్తూ కలపన చేస్తున్నారు. కులాలు, మతాల పేరు మీద విద్వేషాలు రెచ్చగొడుతూ దేశవ్యాప్తంగా మధ్య చీలిక తెస్తూ పబ్బం గడుపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వము భూమిలేని పేదలకు మూడు ఎకరాల భూమిని ఇస్తామని చెప్పి, పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ అని ఆశలతో కల్పించి,




రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయక, సమస్యలన్నీ పరిష్కారం చేయాలని కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల అధ్యక్షులుగా షికారి శ్రీనివాస్, కార్యదర్శిగా పుష్పూర్ లింగం, కోశాధికారిగా సుందరి సాయిలు, ఉపాధ్యక్షులుగా బోర్గం లక్ష్మయ్య, సాయకార్యదర్శిగ సాయిలు, ఉపాధ్యక్షులుగా భీమయ్య, కోటయ్య ల ఎన్నుకోవడం జరిగిందన్నారు.

## విద్యార్థులు స్టడీ అవర్స్‌కు తప్పకుండా హాజరు కావాలి

**సదాశివనగర్ నవంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**
పదవ తరగతి విద్యార్థులు ఉదయం మరియు సాయంత్రం నిర్వహించే స్టడీ అవర్స్ కు పిల్లలను తప్పకుండా హాజరయ్యే




విధంగా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు దే నని ప్రిన్సిపాల్ భానుమతి అన్నారు. బుధవారం ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి మరియు తొమ్మిదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు నవంబర్ 10 నుండి స్పెషల్ క్లాసులు ప్రారంభమయ్యాయని ఉదయం 8:30 గంటల నుండి 9:30 గంటల వరకు సాయంత్రం నాలుగున్నర నుండి ఐదున్నర గంటల వరకు స్పెషల్ క్లాసులు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నామని తల్లిదండ్రులు సమయానికి పిల్లలను పంపాలని కోరారు. స్టడీ అవర్స్ వల్ల అత్యుత్తమ ఫలితాలు సాధిస్తామని దీనికి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజశేఖర్, రాజేందర్, లింగమయ్య అరవింద్, దశరథ్ నరేష్ అనిత, నీరజలు పాల్గొన్నారు.

## భవానీపేట్ సర్పంచ్ ను సన్మానించిన డి ఎల్ పి ఓ.

**మాచారెడ్డి,నవంబర్,23. సూర్య,**
మాచారెడ్డి మండలంలోని, భవానిపేట్ గ్రామ సర్పంచ్, మద్దెల, రాజును, డిఎల్పిఓ,సాయిబాబా, సన్మానించారు. అనంతరం, డిఎల్పిఓ, మాట్లాడుతూ ,సర్పంచ్ రాజు, జాతీయ, కార్యశాలకు



ఎంపికై, వెళ్లి రావడం,సంతోషంగా, ఉందన్నారు .ఈ సందర్భంగా,గ్రామంలో చేపడుతున్న, పలు, అభివృద్ధి,పనులను, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్, రమేష్ గౌడ్, గ్రామ,పంచాయతీ, కార్యదర్శి, పర్వీన్ బేగం, గ్రామపంచాయతీ, వార్డు సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## యువకుల కోసం క్రీడా మైదానం ప్రారంభం

**రెంజల్ నవంబర్ 23 సూర్య మేజర్ న్యూస్ :**
గ్రామీణ ప్రాంతాలలోని యువకుల సౌకర్యార్థం క్రీడామైదాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ పాముల సాయిలు




తెలిపారు. బుధవారం రెంజల్ మండలంలోని బాగేపల్లి గ్రామంలో ప్రభుత్వ స్థలంలో క్రీడా మైదాన కొరకు స్థలాన్ని ఏర్పాటు చేయగా, యువకులకు క్రీడలను ఆడటానికి వీలుగా ఉండేందుకై క్రీడా మైదానాన్ని చదును చేసి ప్రారంభించినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామాలలోని యువత క్రీడలలో నైపుణ్యాన్ని చాటి, జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థానాలలో క్రీడల్లో పాల్గొనేటట్లయితే వారికి ఎంత ప్రాముఖ్యత ఉంటుందన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, పాలకవర్గ సభ్యులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ ప్రమాద బీమా కార్డుల పంపిణీ

**బిక్కనూరు నవంబర్ 23,సూర్య మేజర్ న్యూస్ :**
మండలంలోని రామేశ్వర్ పల్లి, బిక్కనూర్ మండల కేంద్రంలోని హరిజనవాడ లలో బుధవారం కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు, రాజీవ్



ప్రమాద బీమా కార్డులను టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని, ఇందులో భాగంగా సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి రెండు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించిందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, రామేశ్వర్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు శ్రీనివాసరెడ్డి, యూత్ నాయకులు రాకేష్ రెడ్డి కార్డులను పంపిణీ చేశారు. అలాగే మండల కేంద్రంలోని హరిజనవాడలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోటాను స్వామి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాజీవ్ ప్రమాద బీమా కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సింగారపు రవి, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణ బాధ్యత కార్యదర్శులదే

**భీమ్‌గల్ (సూర్య) మేజర్ న్యూస్**
భీమ్‌గల్ మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీ చందర్ నాయక్ పాల్గొన్నారు. ఇట్టి సమావేశంలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి పలు సూచనలు జారీ చేశారు మండలంలో లేబర్ టర్న్ అవుట్ పెంచాలని, కొత్త పనుల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. కొత్త నర్సరీల ఏర్పాటు పనులు, క్రీడా ప్రాంగణాల పనులు ప్రారంభించాలని మినీ బృహత్ ప్రకృతి వనాలు వెంటనే పూర్తి చేయాలన్నారు. సీఎం గిరి వికాస్ పథకం కింద లబ్ధిదారుల ఎంపిక తొందరగా చేయాలని సూచించారు. వచ్చిన అప్లికేషన్లను కంప్యూటర్ లో అప్లోడ్ చేసి జిల్లా కార్యాలయానికి పంపాలని ఆదేశాలు జారీ చేశారు. ఉపాధి పథకానికి సంబంధించి ఇతర అంశాలు చర్చించారు. తెలంగాణకు హరితహారం లో భాగంగా నాటిన మొక్కల సంరక్షణ పూర్తి బాధ్యత పంచాయతీ కార్యదర్శులు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎల్ రాజేశ్వర్, మండల పంచాయతీ అధికారి గంగ మోహన్ మరియు ఏపీవో నరసయ్య ఉపాధి హామీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




## ఇంటి పన్నులను చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలి

**రెంజల్ నవంబర్ 23 సూర్య మేజర్ న్యూస్ :**
గ్రామాలను అభివృద్ధి చేయాలంటే ప్రతి ఒక్కరు ఇంటి పనులు చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ లలిత రాఘవేందర్ సూచించారు. రెంజల్ మండలంలోని నీలా గ్రామపంచాయతీ పరిధిలో గల ఇంటి పనులను బుధవారం పంచాయతీ సిబ్బంది వసూళ్ల కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామాలలో ఇంటి పన్నులు, టాక్సును చెల్లించినట్లయితే గ్రామ అభివృద్ధికి నిధులు రావడంతో మరింత గ్రామంలో అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని వారన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పనులను ఎప్పటికప్పుడు చెల్లిస్తే గ్రామంలో త్రాగునీటి సమస్య, డ్రైనేజీల, వీధి దీపాలు, మురికి కాలువల సమస్య రాకుండా ముందస్తుగా చర్యలు చేపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కారోబార్ రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## 10 సంవత్సరాలు పైబడిన వారికి టిడి టీకాలు

**మాచారెడ్డి , నవంబర్,23, సూర్య. :**
మాచారెడ్డి మండలంలో, ఉన్న, ప్రభుత్వ, ప్రైవేట్,పాఠశాలలలో, పది సంవత్సరాలు, పైబడిన విద్యార్థులందరికీ, ఈ,టీడీ,టీకాలు, వేయడం, జరుగుతుందని, మాచారెడ్డి మండల, ప్రాథమిక, ఆరోగ్య, కేంద్ర, వైద్యాధికారి, డాక్టర్ సతీష్ తెలిపారు.